## అధ్యాయము 8

# యాజకత్వమును ప్రతిష్ఠచేయుట మరియు ప్రత్యక్షగుడారము

ప్రత్యక్ష గుడారము ముగించబడింది (నిర్గమ. 40) మరియు అక్కడ అర్పించవలసిన వాటిని గూర్చి దేవుడు కొన్ని నియమాలను యేర్పరచెను (లేవీయ 1-7). ప్రత్యక్ష గుడారమును ప్రతిష్ఠించుట కొరకు దాని యెదుట యాజకులు అర్పించవలసిన అర్పణల సమయము వచ్చింది. ప్రత్యక్ష గుడారము కూడా ప్రతిష్ఠించబడాలి. "ప్రతిష్ఠించుట" అనగా "పవిత్రము అని ప్రకటించుట లేదా ముద్రించుట." యాజకుల మరియు ప్రత్యక్షపు గుడారము యొక్క ప్రతిష్ఠితము కొరకు దేవుని సమాజమంత కూడుకోవాలి.

నిర్గమకాండము మునుపు చెప్పబడిన కథను అధ్యాయమ 8 మరియు 9 కొనసాగిస్తాయి. యాజకత్వమును గూర్చి నిర్గమకాండము 28 మరియు 29లో మోషే హెచ్చరికలను ఇచ్చి యాజకులు ధరించవలసిన వస్త్రములను గూర్చి వివరించి అవి ఎలా ప్రతిష్ఠించబడాలో చెప్పెను. ఈ యాజకుల వస్త్రములను గూర్చి ఆయన మోషేతో ఈ విధముగా చెప్పెను "నీవు నీ సహోదరుడైన అహరోనుకును అతని కుమారులకును వాటిని తొడిగింపవలెను; వారు నాకు యాజకులగునట్లు వారిని అభిషేకముచేసి వారిని ప్రతిష్ఠించి వారిని పరిశుద్ధ పరచవలెను" (నిర్గమ. 28:41). పరిశుద్ధ విషయాల కొరకు ఉపయోగించు అభిషేకతైలమును ఎలా సిద్ధపరచాలో ఆయన మోషేకు వివరించెను (నిర్గమ. 30:22-33). నూనెకు సంబంధించి యెహోవా ఈ విధముగా చెప్పెను,

> ఆ తైలముతో నీవు సాక్ష్యపు గుడారమును సాక్ష్యపు మందసమును బల్లను దాని ఉపకరణములన్నిటిని దీప వృక్షమును దాని ఉపకరణములను ధూపవేదికను దహన బలిపీఠమును దాని ఉపకరణములన్నిటిని గంగాళమును దాని పీటను *అభిషేకించి* అవి అతిపరిశుద్ధమైనవిగా ఉండునట్లు వాటిని *ప్రతిష్ఠింపవలెను.* మరియు అహరోనును అతని కుమారులును నాకు యాజకులై యుండునట్లు నీవు వారిని *అభిషేకించి ప్రతిష్ఠింపవలెను* (నిర్గమ. 30:26-30; వక్కాణం చేర్చబడెను).

నిర్గమకాండము 28 మరియు 29లో ఇవ్వబడిన హెచ్చరికల ప్రకారము యాజకుల వస్త్రములు చేయబడెను అని నిర్గమకాండము 39:1-31లో చెప్పబడెను. నిర్గమకాండము 40:9-15లో ప్రత్యక్ష గుడారమును నిలువబెట్టు సమయములో, ప్రత్యక్ష గుడారమును మరియు యాజకులను మరల ప్రతిష్ఠించుమని మోషేకు

ఆజ్ఞాపించబడెను. ప్రత్యక్ష గుడారమును నిలువబెట్టుటతో (నిర్గమ. 40:17-33) మరియు దానిపై దేవుడు ఎలా దిగివచ్చెనో తద్వారా ఆయన ప్రసన్నత ఆయన ప్రజలతో నిలిచియుండటతో నిర్గమకాండము ముగించబడెను (నిర్గమ. 40:34-38).

ప్రత్యక్ష గుడారము ఉపయోగించే ముందు, దానిని గూర్చి ఇవ్వబడిన నియమాలను అర్థం చేసుకోవాలి. అందువలన ప్రత్యక్ష గుడారమును నిలువబెట్టిన తదుపరి లేవీయకాండము 1-7 అధ్యాయములలో ఇవ్వబడిన అర్పణలను గూర్చిన నియమాలు ఇవ్వబడెను. నిర్గమకాండములో దేవుడు మోషేకు సెలవిచ్చిన ప్రకారము ప్రత్యక్ష గుడారము ప్రతిష్ఠించబడిన తరువాత ఉపయోగమునకు సిద్ధంగా ఉంది. దానిలో సేవ చేయవలసిన యాజకులు కూడా ప్రతిష్ఠించబడాలి. ఎలా ప్రతిష్ఠతం నెరవేర్చబడినదో లేవీయకాండము 8 మరియు 9 చెబుతుంది.

అధ్యాయములు 8 నుండి 10 వరకు పుస్తకములో మిగిలిన భాగముల కంటే వ్యత్యాసముగా ఉన్నవి. అధ్యాయము 8 మరియు 9లో ప్రతిష్ఠితమును గూర్చి చెప్పబడిన తరువాత అధ్యాయము 10లో స్వధర్మ పరిత్యాగమును గూర్చి (apostasy) చెప్పబడింది. ఈ మూడు అధ్యాయములు కలిపి లేవీయకాండము[1] గా చేయబడింది. చారిత్రాత్మక నేపథ్యములో మోషేకు చూపించబడిన చట్టపరమైన విషయములను గూర్చి పుస్తకము యొక్క మిగిలిన భాగములో చెప్పబడెను.

## ప్రతిష్ఠిత వేడుకకు సిద్ధపాటు (8:1-5)

**1మరియు యెహోవా 2నీవు అహరోనును అతని కుమారులను వారి వస్త్రములను అభిషేకతైలమును పాప పరిహారార్థబలిరూపమైన కోడెను రెండు పొట్టేళ్లను గంపెడు పొంగని భక్ష్యములను తీసికొని 3ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్దకు సర్వసమాజమును సమకూర్చుమనగా 4యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు అతడు చేసెను. సమాజము ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్దకు కూడిరాగా 5మోషే సమాజముతో చేయవలెనని యెహోవా ఆజ్ఞాపించిన కార్యము ఇదే అనెను.**

ప్రతిష్ఠిత వేడుకకు ఏర్పాటులు చేయుమని యెహోవా మోషేకు 8:1-5లో సెలవిచ్చెను. ప్రతిష్ఠిత వేడుకకు వివిధ వస్తువులను సమకూర్చాలి.

**వచనములు 1, 2.** "ఏ వస్త్రములు? ఏ అభిషేకతైలము? ఏ ఎద్దు? ఏ పొట్టేలు?" అని పాఠకులు అడుగవచ్చు. లేవీయకాండము ఈ ప్రశ్నలకు సమాధానమును ఇవ్వదు. అయితే, నిర్గమకాండములో దేవుడిచ్చిన నియమాలను చదివినవారు జవాబును కనుగొనవచ్చు ఎందుకనగా వచనములు 1 మరియు 2లో **మోషే**కు దేవుడు మునుపిచ్చిన నియమాలు ఉన్నాయి. **వస్త్రములులేవనగా** యాజకుల వస్త్రములు, ప్రత్యేకముగా నిర్గమకాండము 28లో వివరించబడిన ప్రధాన యాజకుని వస్త్రములు. (ఈ వస్త్రములను తయారు చేయుటను గూర్చి నిర్గమకాండము 39లో ఉంది). దేవుడు కోరిన **అభిషేకతైలమును** గూర్చి నిర్గమకాండము 30లో వివరించబడింది. **ఎద్దు, రెండు పొట్టేళ్లు, మరియు గంపెడు పులియని రొట్టెలను** గూర్చి 29:1-3లో వివరించబడెను.[2] లేవీయకాండము 8 మరియు 9కి నిర్గమకాండముతో ఉన్నటువంటి సన్నిహిత

సంబంధము, పంచ గ్రంథములు ఒకే పుస్తకములోని ఐదు భాగాలే తప్ప ఐదు వేర్వేరు పుస్తకములు కావని పాఠకునికి తెలియజేస్తుంది.

**వచనములు 3-5.** ప్రతిష్ఠిత వేడుకలో బాధ్యతలు నిర్వర్తించడానికి **మోషే** దేవునిచేత అధికారమును పొందెను. యాజకులను మరియు ప్రత్యక్ష గుడారమును ప్రతిష్ఠితపరచినది ఆయనే మరియు అర్పణలకు మరియు యాజకులకు మధ్య సంబంధం కలిగించినది ఆయనే. యాజకులను ప్రతిష్ఠితపరచిన తరువాత, వారు మాత్రమే బలులను జరిగించాలి; కానీ వారు ప్రతిష్ఠితపరచబడక మునుపు, వేరేవారు బలులను జరిగించేవారు. ఆ వేరేవారే మోషే, దేవుని ప్రత్యక్ష ప్రతినిధి (8:16, 20, 21 చూడండి).[3]

ప్రత్యక్ష గుడారము యెదుట **సర్వసమాజమును సమకూర్చుమని**[4] మోషేకు ఆజ్ఞాపించబడెను (8:3). ప్రతిష్ఠిత వేడుకలో దేవుని ప్రజలందరూ సమకూర్చబడాలి. యాజకుల పనులలో మరియు ప్రత్యక్ష గుడారము కార్యక్రమములలో వారు కూడా పాలిభాగస్తులుగా పరిగణించుకోవాలి. వారు వెలుపలవారు లేదా వీక్షకులు మాత్రమే కాదు; ప్రత్యక్ష గుడారము వారు మందిరము, యాజకులు వారి ప్రతినిధులు.

8:4లో అదే అంశము మరల కనిపిస్తుంది: **యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు అతడు చేసెను.** ప్రజలు సమకూడినప్పుడు, **యెహోవా** వద్దనుండి పొందిన ఆజ్ఞలను మోషే వారికి బోధించెను (8:5). అందువలన, జరిగేదేమనగా, దేవుని ద్వార నియమించబడిన ప్రతిష్ఠిత వేడుక కథనము.

## అహరోనును ప్రధాన యాజకునికి యాజకుల వస్త్రములను ధరింపజేయుట (8:6-9)

**[6]అప్పుడు మోషే అహరోనును అతని కుమారులను దగ్గరకు తీసికొనివచ్చి నీళ్లతో వారికి స్నానము చేయించెను. [7]తరువాత అతడు అతనికి చొక్కాయిని తొడిగి అతనికి దట్టీని కట్టి నిలువుటంగీని, ఏఫోదునువేసి ఏఫోదుయొక్క విచిత్రమైన నడికట్టును అతనికి కట్టి దాని వలన అతనికి ఏఫోదును బిగించి, అతనికి పతకమువేసి [8]ఆ పతకములో ఊరీము తుమ్మీమను వాటిని ఉంచి [9]అతని తలమీద పాగాను పెట్టి, ఆ పాగామీదను అతని నొసట పరిశుద్ధకిరీటముగా బంగారు రేకును కట్టెను. ఇట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను.**

ప్రతిష్ఠిత వేడుక ప్రక్రియలో మొదటి మెట్టు ఏమనగా ప్రధాన యాజకుడైన అహరోనుకు ప్రత్యేక వస్త్రములను ధరింపజేయుట.

**వచనము 6. మోషే, అహరోనును మరియు అతని కుమారులైన** నాదాబును, అబీహును, ఎలియాజరును ఈతామారును సమకూర్చెను (నిర్గమ. 28:1). మొదట, అనుమానం లేకుండా దేవుడు మునుపు ఆజ్ఞాపించిన ప్రకారము ప్రత్యక్ష గుడారములో నున్న గంగాళములో నీరును ఉపయోగించి అతడు **వారికి నీళ్లతో స్నానము చేయించెను** (నిర్గమ. 29:4). వారి స్నానము పాపముల నుండి వారి శుద్ధీకరణను సూచిస్తుంది. ఈ

కార్యము, అదే విధముగా తదుపరి జరిగిన కార్యములు, ప్రజల పాపములను గూర్చి చర్చించే ముందు వేడుకలో ఉన్నటువంటి యాజకుల పాపములు క్షమించబడాలి అని ఒత్తి చెప్తుంది.

**వచనములు 7-9.** కథనములోని దృష్టి "అహరోను మరియు అతని కుమారుల" నుండి మరలి ప్రధాన యాజకుడైన అహరోనుపై ఉంటుంది. మోషే "వారిపై" కాక **అతనికి చొక్కాయిని తొడిగించెను** అని వాక్యములో చెప్పబడెను. ప్రధాన యాజకుని వస్త్రముతో మోషే అహరోనును ఎలా కప్పెనో మిగత భాగము వివరిస్తుంది.[5] "అంగీ" అనేది యాజకులందరు ధరించు నారబట్ట (లేదా లోదుస్తులు) (8:13; నిర్గమ. 28:39; 39:27). **దట్టీ** అనేది "సన్న నారతో" చేయబడిన చొక్కాయి యొక్క కొలత. అది ఒక దట్టీగా ఉపయోగించబడుతుంది (నిర్గమ. 28:39; 39:29).

**నిలువుటంగీని** యాజకుడు తన లోదుస్తుల పైన ధరించేవాడు అది అతని అధికారమును సూచిస్తుంది. అది సుందరమైన పదార్థముతో నీలి దారముతో కుట్టబడినది (నిర్గమ. 28:31-35; 39:22-26).[6]

**ఏఫోదు**[7] అనగా ఉపవస్త్రముగా లేదా చొక్కాగా పైన ధరించుకొనేది. దాని పతకముతో, ప్రధాన యాజకుని సూచించే అత్యంత గుర్తించదగిన వస్త్రము. ఆ పతకము ఇశ్రాయేలీయుల పన్నెండు గోత్రముల పేర్లు చెక్కబడిన రాళ్లతో అలంకరించబడింది. ప్రతీకాత్మకంగా, ప్రధాన యాజకుడు పరిశుద్ధ స్థలములోకి ప్రవేశించునప్పుడు, తన రాజ్యమంతటినీ తనతో తీసుకువెళ్లేవాడు అని సత్యమునకు ఇవి సాక్ష్యమిస్తాయి. ఆయన ఇశ్రాయేలీయులందరి ప్రతినిధి (నిర్గమ. 28:6-14; 39:2-7). **ఏఫోదు యొక్క నడికట్టు** అనగా స్పష్టంగా "నడికట్టు" ఇది ఏఫోదును దాని స్థానంలో ఉంచుతుంది. అది నిర్గమకాండము 28:8లో "నూలుతో పేనిన సన్న నారతో" అని చెప్పబడింది. Baruch A. Levine లేవీయకాండము 8:7లో ఈ విధముగా అనువదించబడింది: ". . . ఏఫోదును వేసి ఏఫోదు యొక్క నడికట్టును అతనికి కట్టి దాని వలన అతనికి ఏఫోదును బిగించి, అతనికి పతకము వేసి . . ."[8]

**పతకము** ("అక్షరార్థంగా చిన్న సంచి") అనేది ప్రధాన యాజకుని ఏఫోదుకు జతచేయబడిన ఒక గుడ్డ సంచివలె ఉంటుంది. ఈ చేతురశ్రాకారంలో ఉన్న సంచి ఏఫోదు చేయబడిన పదార్థముతోనే తాయారుచేయబడి మరియు విలువైన రాళ్లతో అలంకరించబడెను (నిర్గమ. 28:15-29; 39:8-21).

**ఊరీము మరియు తుమ్మీము**[9] అనేవి "పతకము"లో ఉంచబడెను ప్రశ్నకు సమాధానం అందజేయుటకు బహుశా రెండు రాతి పలకలు ఉన్నాయి (పాచికల జతవలె). సమాధాన అనుకూలమైన, ప్రతికకూలమైన, లేదా తటస్థంగా ఉన్నా సమాధానం దేవుని నుండి వస్తుందనే నమ్మకం ఉండేది (ఊరీము మరియు తుమ్మీము ప్రధాన యాజకుడు మంచిగా ఉపయోగించేంతవరకు) (నిర్గమ. 28:30).

**పాగా** అనగా ప్రధాన యాజకుడు తలచుట్టూ చుట్టుకొనుటకు "సన్ననారతో" చేయబడినది. కేవలము ప్రధాన యాజకుడు మాత్రమే పాగాను ధరించేవాడు; ఇతర యాజకులు "కుళ్లాయిలను" ధరించేవారు (8:13; నిర్గమ. 28:39; 39:28). **బంగారు రేకు** లేదా **పరిశుద్ధ కిరీటం**, "దేవునికి పరిశుద్ధమైన" అను మాటలతో చెక్కబడి ఉంటుంది. ప్రధాన యాజకుడు ధరించు పాగాకు నొసట జతచేయబడుతుంది (నిర్గమ.

28:36-38; 39:30, 31).

ప్రధాన యాజకుడు ధరించు వస్త్రధారణ ఆకర్షించునట్లు ఉంటుంది. ఇది మనుష్యులను ఆశ్చర్యపరచుటకు చేయబడింది; ఇది అలంకారమును మరియు ఘనతయు కలిగించుటకు చేయబడెను (నిర్గమ. 28:2). ఎందుకు? ప్రధాన యాజకుడు దేవుని ప్రతినిధిగా ఉన్నాడు మరియు అతడు ఊహాజనితమైన అతి ముఖ్యమైన వృత్తిలో నిమగ్నమై యున్నాడు. అతని వస్త్రధారణ అతడు చేయు పని ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది మరియు దేవుని యొక్క గొప్పతనమునకు అతడు ప్రతినిధిగా ఉన్నాడు.

## ప్రత్యక్ష గుడారమును మరియు యాజకులను అభిషేకించుట

## (8:10-13)

**[10]మరియు మోషే అభిషేకతైలము తీసికొని మందిరమును దానిలోనున్న**
**సమస్తమును అభిషేకించి వాటిని ప్రతిష్ఠించెను. [11]అతడు దానిలో కొంచెము ఏడుమారులు**
**బలిపీఠముమీద ప్రోక్షించి, బలిపీఠమును దాని ఉపకరణములన్నిటిని గంగాళమును**
**దాని పీటను ప్రతిష్ఠించుటకై వాటిని అభిషేకించెను. [12]మరియు అతడు అభిషేకతైలముతో**
**కొంచెము అహరోను తలమీద పోసి అతని ప్రతిష్ఠించుటకైఅతనిని అభిషేకించెను.**
**[13]అప్పుడతడు అహరోను కుమారులను దగ్గరకు తీసికొనివచ్చి వారికి చొక్కాయిలను**
**తొడిగి వారికి దట్టీలను కట్టి వారికి కుళ్లాయిలను పెట్టెను.**

ప్రధాన యాజకుని వస్త్రములు అహరోను ధరించిన పిమ్మట, అభిషేక కార్యము జరుగుతుంది. "అభిషేక తైలము"ను ప్రతిష్ఠిత అర్పణలకు ఉపయోగించెడివారు.

**వచనములు 10, 11.** మొదట, **ప్రత్యక్ష గుడారము** మరియు దాని యొక్క ఉపకరణములు **మోషే** ద్వార **అభిషేకించబడెను**. ప్రతిష్ఠిత అర్పణ వేడుక ముగియడానికి **ప్రత్యక్ష గుడారము** మరియు దానికి సంబంధించిన **ఉపకరణములన్నియు** - దహన బలులను అర్పించు **బలిపీఠమును** దాని యొక్క **ఉపకరణములన్నియు** మరియు **గంగాళమును దాని పీటతో సహా** - అభిషేకించవలెను (బలిపీఠము మరియు పీట ప్రత్యక్ష గుడారము వెలుపల ప్రాంగణములో ఉంచబడతాయి). మోషే బలిపీఠమును **ఏడు మార్లు** అభిషేకించెను. "ఏడు" అనగా పరిపూర్ణ సంఖ్య. అందువలన, బలిపీఠము పరిపూర్ణముగా అభిషేకించబడెను. చివరకు, ఈ అభిషేకము "దేవునిని సేవించుటలో ప్రత్యక్ష గుడారమును మరియు దాని యొక్క ఉపకరణములన్నిటిని ప్రత్యేకపరచబడెను."[10]

**వచనములు 12, 13.** తదుపరి, ప్రధాన యాజకుడైన అహరోను **అభిషేకించబడెను.** ఈ విధముగా, దేవుని సేవ కొరకు అధికారికంగా ప్రతిష్ఠించబడెను.

ఈ అధ్యాయములో మాట్లాడిన వేడుకను గూర్చి కొన్ని పదాలు ఉపయోగించబడెను. నిర్గమకాండము 28:41, అహరోను మరియు అతని కుమారులను గూర్చి మోషే ఈ విధముగా ఆజ్ఞాపించబడెను, "నీవు నీ సహోదరుడైన అహరోనును మరియు అతని కుమారులును నాకు యాజకులగునట్లు వారికి *అభిషేకము* చేసి వారిని

*ప్రతిష్ఠించి వారిని పరిశుద్ధపరచబడవలెను"* (వక్కాణం చేర్చబడెను). "అభిషేకం" (గש్ַׁణ, *మషాఖ్*) అను పదము పాత నిబంధన గ్రంథములో ఒక వ్యక్తికి నూనెను రాయడం మరియు ఇతర పదార్థమును రాయడమును (తలకు) సూచిస్తుంది. ఒక ప్రత్యేక పని కొరకు ఒక వ్యక్తిని లేదా వస్తువును ప్రత్యేకపరచుటను సూచిస్తుంది. "ప్రతిష్ఠం" ("వారి చేతులను నింపుము" అని అక్షరార్థముతో హెబ్రీ నుండి అనువదించబడుతుంది) అను పదము ఒక వ్యక్తిని ఒక పని కొరకు అధికారికంగా అభిషేకించుటను సూచిస్తుంది. "పరిశుద్ధపరచుట" (שׁדֽק, *కాదష్*) అను పదము ఈ సందర్భంలో ఒక వ్యక్తి వ్యక్తిగతంగా పరిశుద్ధ స్థలము కొరకు ప్రత్యేకించబడుటను సూచిస్తుంది; "దేవుని కొరకు పరిశుద్ధపరచబడిన వాడు" దేవుని సేవ కొరకు ప్రత్యేకించబడును.[11]

అప్పుడు, **అహరోను కుమారులు** - బహుశా, నలుగురు - యాజకులందరికి సమానమైన **వస్త్రములను** ధరించేవారు. వారు యాజకుల **చొక్కాయిలను**, పాగాను, మరియు బుట్టాపనిగా చేయబడిన దట్టిని ధరించవలెను (నిర్గమ. 28:40 చూడండి).[12]

## ప్రతిష్ఠార్పణ వేడుక (8:14-30)

జరిగిన ప్రతిష్ఠార్పణ వేడుకలో బలి అర్పణలు మరియు యాజకుల యొక్క రెండవ అభిషేకమును గూర్చి చెప్పబడెను. ఈ బలులు యాజకుల ప్రతిష్ఠార్పణ ప్రక్రియలో జరిగేవి: పాప పరిహారార్థ బలిగా ఎద్దు (8:14-17), దహన బలిగా పొట్టేలును (8:18-21), మరియు "అభిషేక అర్పణ" కొరకు మరొక పొట్టేలు (8:22-29). ఈ అర్పణలు లేవీయకాండము 1-7లో వివరించబడిన నాలుగు విధములైనటువంటి అర్పణలను కలిగియున్నవి. అధ్యాయము 4లోని మరియు అధ్యాయము 1లోని పాపపరిహారార్థ అర్పణ మరియు దహనబలి అర్పణకు, అధ్యాయము 8లోని అర్పణలకు పోలిక స్పష్టంగా ఉంది; మరియు "అభిషేక అర్పణము" అధ్యాయము 3లోని "సమాధాన అర్పణ" యొక్క మరియు అధ్యాయము 2లోని "ధాన్య నైవేద్య అర్పణ" యొక్క లక్షణాలను కలిగియుంది. ఈ అర్పణకు అభిషేక వేడుకలో భాగము గనుక, లేవీయకాండము 1-7లోని హెచ్చరికలు ప్రత్యక్ష గుడారము ముందు ఇవ్వవలెను మరియు యాజకులు ప్రతిష్ఠించబడుదురు.

ఈ అర్పణలన్నియు ఎందుకు అవసరం? బహుశా అవి యాజకులు తీసుకొనే మెట్టులను సూచిస్తుంది. (1) యాజకులు క్షమించాబడాలి, శుద్ధీకరించబడాలి. (2) వారు పరిపూర్ణంగా దేవునికి సమర్పితం చేయబడాలి, మరియు వారి సమర్పణ దహనబలి ద్వార సూచించబడాలి. (3) వారు ఒక ప్రత్యేకమైన పని కొరకు ప్రత్యేకముగా ప్రతిష్ఠించబడ్డారు లేదా ప్రత్యేకించబడ్డారు; ఆ పని "ప్రతిష్ఠిత అర్పణ" ద్వార నెరవేర్చబడాలి.

### పాప పరిహారార్థ బలిగా ఎద్దును అర్పించుట (8:14-17)

**14ఇట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను. అప్పుడతడు పాపపరిహారార్థబలిగా ఒక కోడెను తీసికొనివచ్చెను. అహరోనును అతని కుమారులును**

**పాపపరిహారార్థబలిరూపమైన ఆ కోడె తలమీద తమ చేతులుంచిరి. [15]దాని వధించిన తరువాత మోషే దాని రక్తమును తీసి బలిపీఠపు కొమ్ములచుట్టు వ్రేలితో దాని చమిరి బలిపీఠము విషయమై పాపపరిహారము చేసి దాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకై బలిపీఠము అడుగున రక్తమును పోసి దాని ప్రతిష్ఠించెను. [16]మోషే ఆంత్రములమీది క్రొవ్వంతటిని కాలేజముమీది వపను రెండు మూత్రగ్రంథులను వాటి క్రొవ్వును తీసి బలిపీఠముమీద దహించెను. [17]మరియు యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఆ కోడెను దాని చర్మమును దాని మాంసమును దాని పేడను పాళెమునకు అవతల అగ్నిచేత కాల్చివేసెను.**

పాప పరిహారార్థ బలిగా ఎద్దును అర్పించుటతో అర్పణలు ప్రారంభమాయెను.

**వచనములు 14-17.** మునుపు లేవీయకాండము ప్రారంభంలో చెప్పబడిన నియమముల ప్రాకరముగా **పాప పరిహారార్థ బలిగా ఎద్దు** అర్పించబడెను. మోషే ఎద్దును తెచ్చెను. **అహరోను మరియు అతని కుమారులు వారు చేతులను** [దాని] **తలపై ఉంచెను**, ప్రతీకాత్మకముగా తమ పాపములను దానిపై ఉంచెను (8:14). మోషే ఎద్దును **వధించెను**; మరియు దాని రక్తములో కొంచెము దహన బలులు అర్పించు **బలిపీఠపు కొమ్ములపై** మరియు **మిగిలిన రక్తమును బలిపీఠము అడుగున పోసెను.** అలా చేయుట ద్వార, **బలిపీఠమును ప్రతిష్ఠించి**, దానికి **ప్రాయశ్చిత్తము** చేసి **పరిశుద్ధపరచెను** (8:15). దేవుని ప్రజల పాపములను క్షమించబడే మునుపే బలిపీఠము పరిశుద్ధపరచబడాలి. పాప పరిహారార్థ బలి రక్తమును బలిపీఠముపై చమరడం వలన ఇది మరియు అహరోను అతని కుమారులకు ప్రాయశ్చిత్తముగా ఉంటుంది. నెరవేరబడుతుంది మరియు రక్తమును చమిరిన తరువాత, మోషే ఎద్దు యొక్క **క్రొవ్వు పదార్థములను బలిపీఠముపై ఉంచెను** (8:16) మరియు ఉపయోగించని అవయవములను మాత్రం **పాళెమునకు అవతల అగ్నిచేత కాల్చివేసెను** (8:17).[13] పాప పరిహారార్థ బలి యాజకులను దేవుడు ఆయన సేవలో ఉపయోగించుకొను ప్రజలుగా మార్చివేసెను: తమ పాపముల శుద్ధిచేయబడిన ప్రజలు.

## మొదటి పొట్టేలును దహన బలిగా అర్పించుట (8:18-21)

**[18]తరువాత అతడు దహనబలిగా ఒక పొట్టేలును తీసికొని వచ్చెను. అహరోనును అతని కుమారులును ఆ పొట్టేలు తలమీద తమ చేతులుంచిరి. [19]అప్పుడు మోషే దానిని వధించి బలిపీఠముచుట్టు దాని రక్తమును ప్రోక్షించెను. [20]అతడు పొట్టేలుయొక్క అవయవములను విడతీసి దాని తలను అవయవములను క్రొవ్వును దహించెను. [21]మోషే అతడు దాని ఆంత్రములను కాళ్లను నీళ్లతో కడిగి, ఆ పొట్టేలంతయు బలిపీఠముమీద దహించెను. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు అది యింపైన సువాసనగల దహనబలి ఆయెను. అది యెహోవాకు హోమము.**

ప్రతిష్ఠిత పద్ధతిని ముగించుటకు అర్పించవలసిన రెండవ అర్పణ ఏమనగా దహన బలిగా పొట్టేలును అర్పించుట.

**వచనములు 18-21.** లేవీయకాండము 1లో దహన బలికి ఇవ్వబడిన పద్ధతిని

మొదటి పొట్టేలు అర్పణ అనుసరించెను. మోషే ద్వార పొట్టేలు **అర్పించబడెను, అహరోనును అతని కుమారులును** [దాని] **తలమీద తమ చేతులుంచిరి** (8:18), దానిని **వధించి, బలిపీఠముచుట్టు** దాని రక్తమును **ప్రోక్షించెను** (8:19). అప్పుడు **పొట్టేలుయొక్క అవయవములను విడతీసి** (8:20), తక్కువ కోరదగిన అవయవములు **నీటితో కడుగబడి** జంతువు అంతయు **బలిపీఠముపై కాల్చబడెను.** ఈ ప్రక్రియ ద్వార, **అది యింపైన సువాసనగల దహనబలి ఆయెను. అది యెహోవాకు హోమము** (8:21).

బహుశా, మునుపు చెప్పబడిన విధముగా, దహనబలి యొక్క ఉద్దేశము ఏమనగా దేవునికి సమర్పించుకొనిన సమర్పణ చిహ్నంగా ఉంది. దహనబలి పూర్తిగా అగ్నిలో కాల్చబడినట్లుగా, దానిని అర్పించిన వ్యక్తి తనను దేవునికి పూర్తిగా అర్పించుకోవాలి. అదే విధంగా, యాజకత్వము దేవుని సొత్తుగా ఆయెను. ఆ విధంగా వారు దేవుని సొత్తని వారు గ్రహించుకొని, యాజకులు దేవుని చిత్తమునకు పూర్తిగా లోబడి ఉండుటకు కట్టుబడియున్నట్లు ఒక నిబద్ధతను కలిగియున్నారు.

## అభిషేక అర్పణగా రెండవ పొట్టేలును అర్పించుట (8:22-29)

**22అతడు రెండవ పొట్టేలును, అనగా ఈ ప్రతిష్ఠితమైన పొట్టేలును తీసికొనిరాగా
అహరోనును అతని కుమారులును ఆ పొట్టేలు తలమీద తమ చేతులుంచిరి. 23మోషే
దానిని వధించి దాని రక్తములో కొంచెము తీసి, అహరోను కుడిచెవి కొనమీదను అతని
కుడిచేతి బొటనవ్రేలిమీదను అతని కుడికాలి బొటనవ్రేలి కొనమీదను దాని చమిరెను.
24మోషే అహరోను కుమారులను దగ్గరకు తీసికొనివచ్చి, వారి కుడిచెవుల కొనల మీదను
వారి కుడిచేతుల బొటనవ్రేలిమీదను వారి కుడికాళ్ల బొటనవ్రేలిమీదను ఆ రక్తములో
కొంచెము చమిరెను. మరియు మోషే బలిపీఠముచుట్టు దాని రక్తమును ప్రోక్షించెను.
25తరువాత అతడు దాని క్రొవ్వును క్రొవ్విన తోకను ఆంత్రములమీది క్రొవ్వంతటిని
కాలేజముమీది వపను రెండు మూత్రగ్రంథులను వాటి క్రొవ్వును కుడి జబ్బను తీసి
26యెహోవా సన్నిధిని గంపెడు పులియని భక్ష్యములలోనుండి పులియని యొక
పిండివంటను నూనె గలదై పొడిచిన యొక భక్ష్యమును ఒక పలచని అప్పడమూ తీసి, ఆ
క్రొవ్వుమీదను ఆ కుడి జబ్బమీదను వాటిని ఉంచి 27అహరోను చేతులమీదను అతని
కుమారుల చేతులమీదను వాటన్నిటిని ఉంచి, అల్లాడింపబడు అర్పణముగా యెహోవా
సన్నిధిని వాటిని అల్లాడించెను. 28అప్పుడు మోషే వారి చేతులమీదనుండి వాటిని తీసి
బలి పీఠముమీదనున్న దహనబలి ద్రవ్యముమీద వాటిని దహించెను. అవి యింపైన
సువాసనగల ప్రతిష్ఠార్పణలు. 29అది యెహోవాకు హోమము, మరియు మోషే దాని
బోరను తీసి అల్లాడింపబడు అర్పణముగా యెహోవా సన్నిధిని దానిని అల్లాడించెను.
ప్రతిష్ఠార్పణరూపమైన పొట్టేలులో అది మోషేవంతు. అట్లు యెహోవా మోషేకు
ఆజ్ఞాపించెను.**

యాజకుల ప్రతిష్ఠిత ప్రక్రియను ముగించుట కొరకు మూడవ అర్పణ అనగా మూడవ పొట్టేలు అర్పించాలి.

**వచనములు 22-29. రెండవ పొట్టేలు, ప్రతిష్ఠితమైన పొట్టేలును**గా పిలువబడెను. ఈ

అర్పణలో చాల విషయాలు క్లిష్టంగా ఉంటాయి. మొదట, మోషే పొట్టేలును **తెచ్చెను** (8:22). దీనిలో ఆయన యాజకునిగా పనిచేసెను'. తదుపరి, **అహరోనును అతని కుమారులును ఆ పొట్టేలు తలమీద తమ చేతులుంచిరి** (8:22), తద్వారా పొట్టేలు వారి అర్పణగా ప్రతీకాత్మకంగా వారి పాపములను దానిలోకి పంపునట్లుగా సూచించెను. అప్పుడు **మోషే** పొట్టేలును **వధించెను** (8:23).

దేవుని ఆజ్ఞలను అనుసరించి, మోషే దాని రక్తములో కొంచెము తీసి, అహరోను కుడిచెవి కొనమీదను అతని కుడిచేతి బొటనవ్రేలిమీదను అతని కుడికాలి బొటనవ్రేలి కొనమీదను (8:23) దాని చమిరెను. అహరోను కుమారులకు కూడా అదే చేసెను (8:24). ఈ వేడుకకు సంబంధించి, R. K. Harrison ఈ తీర్పును ఇచ్చెను: "టోకెన్ పద్ధతిలో దేహమంతయు దేవుని సేవ కొరకు పరిశుద్ధపరచబడెను, మరియు దానిని చమిరించుకోవడం ద్వార యాజకుడు ప్రతీకవాదంలో స్వాభావికమైన బాధ్యతలను గుర్తించెను."[14] దేవునికి అర్పించబడిన చెవి (బహుశా ఆయన తలను సూచిస్తుంది), బొటనవ్రేలు (అనగా అతని చేతులు), మరియు కాలి బొటనవ్రేలు (అతని పాదములను సూచిస్తుంది) ఆయనకు పరిపూర్ణ సమర్పణను సూచిస్తుంది. అప్పుడు అతడు అతని చెవులను దేవుని ఆజ్ఞలు వినడానికి (వాటిని అర్థం చేసుకొనుటకు వాటిని చేయుటకు తలను), అతని చేతులను దేవుని పని మరియు మానవునికి సేవచేయుటకు, దేవుడు చూపించు ప్రదేశములలోకి వెళ్లుటకు అతిని కాళ్లను ఉపయోగించెను. మోషే బలిపీఠముచుట్టు దాని రక్తమును ప్రోక్షించెను (8:24).

తదుపరి, మోషే పొట్టేలు యొక్క **క్రొవ్వు పదార్థములను** తీసుకొని మరియు దాని **కుడి జబ్బను** తీసుకొని మరియు మూడు విధములైన ధాన్య నైవేద్యములను తీసుకొని వాటిని **అహరోను మరియు అతని కుమారులకు ఇచ్చెను** అప్పుడు వారు పొట్టేలు భాగములను **అల్లాడింపబడు అర్పణముగా యెహోవా సన్నిధిని వాటిని అల్లాడించెను** (8:25-27). వారు అర్పణ యొక్క ఈ భాగములను ఆచార ప్రకారముగా "అల్లాడించిరి" (లేదా పైకెత్తి) ఈ పద్ధతి వారు దేవునికి సమర్పించునట్లుగా సూచిస్తుంది. కాబట్టి, పొట్టేలు అర్పణ దేవునికి అర్పించబడుతుంది - ప్రజల వల లేదా మోషే వలన కాదుగానీ యాజకులుగా చేయబడు ప్రక్రియలో ఉన్నవారి ద్వార. మోషే ఈ అల్లాడించు అర్పణను అహరోను నొద్ద నుండి తీసుకొని దాని **బలిపీఠముపై** కాల్చివేసెను. ఇది **అవి యింపైన సువాసనగల ప్రతిష్ఠార్పణలు** ఆయెను (8:28).

చివరిగా, మోషే పొట్టేలు యొక్క **బోరను** తన కొరకు తీసుకొని దానిని **అల్లాడింపబడు అర్పణముగా యెహోవా సన్నిధిని దానిని అల్లాడించెను** (8:29). R. Laird Harris మనకు జ్ఞాపకము చేస్తూ, "అల్లాడించబడు బోర ఆరాధికుడి నుండి యాజకులు పొందుకొను భాగము. ఈ సందర్భంలో మోషే అహరోనును మరియు అతని కుమారులను ప్రతిష్ఠించు వానిగా అందుకొంటున్నటువంటి యాజకునిగా ఉండెను."[15]

### తైలముతో మరియు రక్తముతో అహరోనును మరియు అతని కుమారులను అభిషేకించుట (8:30)

**[30]మరియు మోషే అభిషేకతైలములో కొంతయు బలిపీఠముమీది రక్తములో కొంతయి తీసి, అహరోనుమీదను అతని వస్త్రములమీదను అతని కుమారులమీదను అతని కుమారుల వస్త్రములమీదను దానిని ప్రోక్షించి, అహరోనును అతని వస్త్రములను అతని కుమారులను అతని కుమారుల వస్త్రములను ప్రతిష్ఠించెను.**

మూడు అర్పణలు తదుపరి యాజకుల యొక్క రెండవ అభిషేక వేడుక జరిగెను (మొదటిది 8:10-13లో చెప్పబడింది).

**వచనము 30.** ఈ రెండవ అభిషేకము మొదటిదానితో పోల్చితే మూడు విధములుగా వేరుగా ఉంటుంది. (1) ఈ వేడుకలో, **అభిషేకతైలము రక్తముతో**;[16] కలుపబడుతుంది, మొదటిదానిలో, అది దానికదే ఉపయోగించబడుతుంది. (2) ఈ సమయములో నూనె **అహరోనుపై మరియు అతని వస్త్రములపై ప్రోక్షించబడుతుంది**; మునుపు ఉదాహరణలో, నూనె అహరోను తలపై ప్రోక్షించబడెను. (3) ఈ అభిషేకములో అహరోను **కుమారులు** మరియు వారి **వస్త్రములు** కూడా ఉన్నాయి; మునుపు సందర్భంలో అవి అభిషేకించబడినట్లుగా చెప్పబడలేదు.

యాజకులను అభిషేకించుటలో ప్రాముఖ్యత ఏమిటి? బహుశా మొదటిగా వారిని అర్పణలకు మరియు వాటితో ఉన్నటువంటి ఆచారములకు సిద్ధపరచుటకు, రెండవదిగా ఆ ఆచారములు వాటి ఉద్దేశములను నెరవేర్చినవని చెప్పుటకు. వేడుక చివరలో, అభిషేకించబడిన వారు యాజకులుగా అంగీకరించబడాలి.

## మిగతా ఏడు దినములను గూర్చిన హెచ్చరికలు (8:31-36)

**[31]అప్పుడు మోషే అహరోనుతోను అతని కుమారులతోను ఇట్లనెను - ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారము నొద్ద ఆ మాంసమును వండి, అహరోనును అతని కుమారులును తినవలెనని నేను ఆజ్ఞాపించినట్లు అక్కడనే దానిని, ప్రతిష్ఠితద్రవ్యములు గల గంపలోని భక్ష్యములను తినవలెను. [32]ఆ మాంసములోను భక్ష్యములోను మిగిలినది అగ్నిచేత కాల్చివేయవలెను. [33]మీ ప్రతిష్ఠితదినములు తీరు వరకు ఏడు దినములు ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్దనుండి బయలువెళ్లకూడదు; ఏడు దినములు మోషే మీ విషయములో ఆ ప్రతిష్ఠను చేయుచుండును. [34]మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకై అతడు నేడు చేసినట్లు చేయవలెనని యెహోవా ఆజ్ఞాపించెను. [35]మీరు చావకుండునట్లు మీరు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్ద ఏడు దినములవరకురేయింబగళ్లుండి, యెహోవా విధించిన విధిని ఆచరింపవలెను; నాకు అట్టి ఆజ్ఞ కలిగెను. [36]యెహోవా మోషే ద్వారా ఆజ్ఞాపించినవన్ని అహరోనును అతని కుమారులును చేసిరి.**

అధ్యాయము ముగింపులో, మోషే “అహరోనుకు” మరియు “అతని

కుమారులకును" మిగిలిన ఏడు దినములలో ఏమి చేయాలో హెచ్చరించెను.

**వచనములు 31, 32.** ఈ వచనముల ప్రకారముగా, బలులు మరియు యాజకులను రెండవ మారు అభిషేకించిన తరువాత, బలిపశువు యొక్క **మాంసమును అగ్నిలో కాల్చి** దీనితోపాటుగా దినముల వేడుకలలో గంపలో ఇవ్వబడిన పులియని భక్ష్యమును **తినవలెను. అహరోను మరియు అతని కుమారులు** తినని వాటిని కాల్చవలెను; మరుసటి దినము వరకు దానిని ఉంచకూడదు.

**వచనములు 33-36.** ఇప్పటికల్లా, అనేక కార్యములు ప్రసారం చేయబడెను. ప్రత్యక్ష గుడారము మరియు దాని ఉపకరణములు అభిషేకించబడెను, అహరోను మరియు అతని కుమారులు అభిషేకించబడ్డారు, మూడు బలులు అర్పించబడ్డాయి, బలిపశువు మాంసమును తినుటను గూర్చి అహరోనుకు హెచ్చరికలు ఇవ్వబడెను. అయినను, చేయవలసినవి చాల ఉన్నవి. ప్రతిష్ఠిత ప్రక్రియ **ఏడు దినముల వరకు** కొనసాగాలి (8:33; నిర్గమ. 29:35-37). ఆ సమయములో, యాజకులు ప్రత్యక్ష గుడారపు ప్రాంగణంలో ఉండాలి. వారు విడిచిపోతే, వారు మరణము నొందు ప్రమాదంలో ఉంటారు! యాజకులు ప్రత్యక్ష గుడారములోనే **రాత్రింబగళ్లు ఉండాలి**. ప్రతిరోజు అదే విధమైనటువంటి అర్పణలను అదే పద్ధతిలో అర్పించాలి;[17] మరియు పులియని రొట్టెతో పాటుగా యాజకులు బలిపశువు మాంసమును తినాలి.

అభిషేక కాలము "ఏడు దినముల" వరకు ఎందుకు జరగాలి? అహరోను మరియు అతని కుమారుల తరుపున **ప్రాయశ్చిత్తము** ఏడు దినములు జరగాలని వాక్యభాగము సెలవిస్తుంది (8:34). దేవుని యాజకులు ఖచ్చితంగా పరిశుద్ధంగా ఉండాలి (కనిపించబడాలి). బహుశా బలులను ఏడు మారులు జరిగించుట వలన అవసరత తీరుతుందేమో. తదుపరి, ప్రత్యక్ష గుడారములో ఇశ్రాయేలీయులందరి యెదుట వారము పాటుగా నివశించుటనేది చెప్తుంది.ఆ సమయము నుండి యాజకులు ప్రాపంచిక పనుల నుండి అధిగమించబడతారని సూచిస్తుంది.[18] వారు దేవునికి కొరకు ప్రతిష్ఠించబడ్డారు, ఆయన పరిచర్యకు ఇవ్వబడ్డారు, ప్రత్యక్ష గుడారములో వారి బాధ్యతలను నిర్వర్తించునప్పుడు ప్రభుత్వము ద్వార మద్దతు ఇవ్వబడతారు. ప్రత్యక్ష గుడారములో ఉండుట వలన అభిషేకించబడిన వారిని కలుషితం చేయు ఏ విషయమునైనా తమను సంక్రమించకుండా ఉండుటకు అది సహాయపడుతుంది.

బహుశా, యాజకులుగా సేవ చేయు మనుష్యులకు ప్రపంచ విషయములకు దూరముగా ఉండి ఆ వేడుక యొక్క ప్రాముఖ్యతపై దృష్టి ఉంచి వారి ఉద్యోగము యొక్క ప్రాముఖ్యతను గ్రహించాలని వారికి సమయము నిచ్చెను. వారు గొప్ప ప్రయోజనములను పొందుకొంటున్నారు, కానీ వాటిద్వార గొప్ప బాధ్యతలు వచ్చాయి. దేవుని పరిశుద్ధ ప్రతినిధిగా ఉండుట మరియు పరిశుద్ధమైన ఉపకరణములతో పనిచేయునప్పుడు, వారు పరిశుద్ధమైన ఉపకరణములను దుర్వినియోగం చేస్తే, వారిలో ఇద్దరి ఉదాహరణలను ఇచ్చినట్లుగా వారు గొప్ప మరణపాయ పరిస్థితిలో ఉంటారు (10:1-3). వారి అభిషేకము యొక్క ఏడు దినములలో వారు ఆలోచించుటకు చాల ఉంది.

అహరోను మరియు అతని కుమారుల విధేయతను ఎత్తి చూపుటతో అధ్యాయము ముగుస్తుంది. **యెహోవా మోషే ద్వారా ఆజ్ఞాపించినవన్ని అహరోనును అతని**

**కుమారులును చేసిరి అని** మనము చదువుతాము (8:36).

## అన్వయము

### క్రైస్తవుల ఐక్యత (అధ్యా. 8)

నిర్గమకాండము 28 మరియు 39తో పాటుగా లేవీయకాండము 8 మోషే నిబంధన అధ్వర్యంలో యాజకుల వస్త్రములను గూర్చిన చిత్రమును మనకు అందిస్తుంది. ప్రధాన యాజకుల వస్త్రములు అందమైనవి, విస్తృతమైనవి మరియు విలువైనవి. తక్కిన యాజకులు కూడా సామాన్యుని ఇశ్రాయేలీయుల నుండి వేరుగా చూపించే వస్త్రములను ధరించేవారు.

ఈ యూనిఫాములులకు క్రొత్త నిబంధన యుగములో ప్రతిరూపణను కలిగి ఉన్నాయా? క్రీస్తు, మన ప్రధాన యాజకుడు మహిమ మరియు ఘనత అను "వస్త్రములను" ధరించుకొని మోషే ప్రధాన యాజకులు ద్వార ధరించిన వాటికంటే అందముగా ఉండెను. పాత నిబంధన యుగమునకు సంబంధించిన ప్రధాన యాజకుల వస్త్రములను మనము ఈ జీవితములో ధరించుటకు అధికారమును కలిగిలేము. అయితే, క్రైస్తవులు "యాజక సమూహములో" భాగస్తులు గనుక (1 పేతురు 2:5, 9), ఇతరుల నుండి మనలను వేరు పరచే వస్త్రములను మనము ధరించగలమా?

చాలమంది ప్రజలు తాము చేయుచున్న పనితో తమను గుర్తించేందుకు ఒకే విధమైన వస్త్రములను ధరిస్తారు. ఇది సైనికులలో, పోలీసులలో, ఫైర్ మనుష్యులలో మరియు వైద్యులలో వాస్తవము. తమ సమావేశములలో ఒకే విధమైన వస్త్రములను ధరించాలని కొన్ని సంస్థలు ప్రోత్సహిస్తాయి. విద్యార్ధులు పాఠశాలలో ఒకే విధమైన వస్త్రములను ధరించాలి. కొన్ని మతాలు ఒకే విధమైన వస్త్రములను కోరుతాయి అవేవనగా ముసుగు లేదా తలమీద ముసుగు. గతములో Puritans అనువారు మరియు ఇప్పుడు Amish అనువారు వారి పొరుగువారి కంటే భిన్నంగా వస్త్రములను ధరిస్తారు.

క్రైస్తవులు మిగిలిన వారి నుండి ప్రత్యేకముగా కనుపరచే వస్త్రములను ధరించుమని లేఖనములు చెబుతున్నాయా? ఆ ప్రశ్నకు సమాధానము "లేదు." క్రైస్తవులు నిరాడంబరమైన దుస్తులను ధరించి, నగలపై ఎక్కువ శ్రద్ధ పెట్టవద్దని క్రొత్త నిబంధన బోధిస్తుంది, క్రైస్తవులందరు ఒకే విధముగా కనిపించాలి లేదా ఒకే రకమైన వస్త్రములను ధరించాలి తద్వారా చూడగానే వారు క్రీస్తు శిష్యులుగా గుర్తించబడుతారు అని బోధించుటలేదు.

అయితే, క్రైస్తవులు "ధరించవలసిన" వాటిని గూర్చి క్రొత్త నిబంధన గ్రంథము ఏమియు బోధించుట లేదు. ఉదాహరణకు, "సత్యము," "నీతి," "సమాధాన సువార్త," "విశ్వాసము," "రక్షణ," మరియు "ఆత్మ ఖడ్గమును" కలిగియున్న "దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుమని" చెప్తుంది (ఎఫెసీ 6:10-17). మనము "నవీన స్వభావమును ధరించుకొనియున్నాము" గనుక మనము "జాలిగల మనస్సు, దయాళత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును కలిగి (వస్త్రమును

ధరించునట్లు)" సహించుచు, క్షమించుచు, ప్రేమను చూపిస్తూ, సమాధానమును కలిగి కృతజ్ఞులమై ఉండాలని చెప్తుంది (కొలస్సీ. 3:12-15).

అనగా, క్రైస్తవులు ధరించుటకు ఒకే విధమైన వస్త్రములు ఉన్నాయి. బాప్తిస్మము పొందుట ద్వార క్రైస్తవునిగా మారినప్పుడు, అతడు క్రీస్తును ధరిస్తాడు (గలతీ. 3:26, 27). అతడు క్రీస్తు లక్షణములను కలిగియుండుట ద్వార క్రీస్తును "ధరించాలి" (చెప్పబడిన విషయముల వలె). అప్పుడు అతడు క్రీస్తు యొక్క నిజమైన శిష్యుడని ప్రజలకు తెలుస్తుంది.

ఈ జీవితములో క్రైస్తవులకు ఒక ప్రత్యేకమైన వస్త్రములను గూర్చి క్రొత్త నిబంధన గ్రంథము చెప్పనప్పటికినీ, మనకు సువార్త అందించబడెను దానికి (సువార్తకు) విధేయత కలిగిన వారికి తదుపరి జీవితములో తెల్లని వస్త్రములు (ప్రకటన 3:5) మరియు కిరీటము (2 తిమోతి 4:7, 8) కలిగియున్నాయి. మన ప్రధాన యాజకుని యొక్క మహిమలో కొంత మనము కలిగియుండుటకు హక్కుదారులము, మనము సింహాసనముపై యేసుక్రీస్తుతో కూడా కూర్చుందము (ప్రకటన 3:21). మనము భూలోకములో "ఒకే విధమైన వస్త్రమును" ధరించిన యెడల పరలోకములో మనకెంత మహిమగల నిరీక్షణ!

## సంఘ నాయకుల యొక్క మొదటి బాధ్యత (అధ్యా. 8)

సువార్త నాయకుల వలె - సంఘ నాయకులు దేవుని వాక్యమునకు విధేయత చూపుతూ దేవుని చిత్తమును నెరవేర్చాలి; కానీ వారి బాధ్యతలను గూర్చి దేవుని వాక్యము ఏమి చెప్తుంది? స్పష్టంగా, దేవుని మందయైన, దేవుని ప్రజల, సంఘము యెడల శ్రద్ధ కలిగి ఉండాలి. అయితే, వారి మొదటి పని ఏమనగా వారు మొదటగా దేవునితో సరైన సంబంధం కలిగి ఉన్నారో లేదో చూసుకోవాలి! ఎఫెసీ సంఘపు పెద్దలను గూర్చి మాట్లాడుతూ ". . . ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" (అపొ. 20:28) అని పౌలు చెప్పెను. సంఘ నాయకుడు మందను చూచుటకు ముందు అతడు దేవునితో సరియైన సంబంధం కలిగి ఉన్నాడో లేదో చూచుకోవాలి!

మోషే అర్పణల పద్ధతి ప్రకారము ఇతరులకు సహాయము చేసే ముందు పాత నిబంధన యాజకులు మొదట శుద్ధిచేయబడాలి. అలాగుననే నేడు సంఘ నాయకులు రక్షణ సువార్తను ఇతరులకు పంచిపెట్టెముందు క్రీస్తు రక్తములో కడుగబడి దేవుని వాక్యమను వెలుగులో వారు నడుచుచున్నారో (1 యోహా. 1:7) లేదో చూచుకోవాలి.

---

సూచనలు

[1]లేవీయకాండములోని మరొక కథనము యొక్క విభాగము 24:10-23లో కనిపిస్తుంది. ఈ విభాగములు నిర్గమకాండము కథల రూపమును అనుసరిస్తాయి. [2]నిర్గమకాండము 29 మరియు లేవీయకాండము 8 యొక్క పోలిక కొరకు Coy D. Roper, *Exodus*, Truth for Today Commentary (Searcy, Ark.: Resource Publications, 2008), 475లోని పటమును చూడండి. [3]ఈ వాక్యభాగము ప్రకారము, యాజకుల పనులను మోషే చేసెను. అతడు ప్రవక్తగా మరియు

ఇశ్రాయేలీయుల నాయకునిగా ఉండెను, అతని నాయకత్వము ఇంచుమించు రాజు నాయకత్వముగా ఉండెను. అనగా, అప్పుడు మోషే యేసు వలె ప్రవక్తగా, యాజకునిగా మరియు రాజుగా ఉండెను. [4]వేడుకకు సమూహమంతటి యొక్క ప్రతినిధులు హాయరయ్యేవారు అని వ్యాఖ్యానకర్తలు చెప్పారు. ఐగుప్తును విడచి వచ్చిన వందలమంది మరియు వేలమంది జనాంగము ఒక సమూహముగా కూడుకోవాలంటే చాల కష్టము. [5]యాజకుల వస్త్రములను గూర్చిన నియమాల యొక్క అదనపు సమాచారము Coy D. Roper, *Exodus*, Truth for Today Commentary (Searcy, Ark.: Resource Publications, 2008), 457-67లో ఇవ్వబడెను. [6]ఖచ్చితంగా సమాంతరముగా లేకున్నను, ప్రధాన యాజకుని వస్త్రము యావత్తు నేయబడి ఉన్నదన్న వాస్తవము యేసు సిలువలో చనిపోకమునుపు ఆయన ధరించిన వస్త్రము "కుట్టులేక పైనుండి యావత్తు నేయబడినది" (యోహాను 19:23). క్రొత్త నిబంధన ప్రకారము, యేసు మన యొక్క ప్రధాన యాజకుడు (హెబ్రీ. 8:1). [7]"ఏఫోదు" అను పదము పాత నిబంధన గ్రంథములో ఇతర అర్థములో కూడా ఉపయోగించబడెను. ఉదాహరణకు విగ్రహారాధనకు సంబంధించిన కార్యములకు ఉపయోగించెను (న్యాయాధి. 8:22-27; 17:1-5; 18:14-20, 27, 30, 31; 1 సమూ. 21:9). (John H. Hayes, "Ephod," in *Mercer Dictionary of the Bible*, ed. Watson E. Mills [Macon, Ga.: Mercer University Press, 1990], 256.) [8]Baruch A. Levine, *Leviticus*, The JPS Torah Commentary (Philadelphia: Jewish Publication Society, 1989), 50. [9]"ఊరీము" మరియు "తుమ్మీము" అనగా "వెలుగు" మరియు "పరిపూర్ణత" అని ఆలోచించేవారు. R. Laird Harris వివరించిన ఇతర అవకాశములు ఏవనగా "శాపములు" మరియు "పరిపూర్ణత" అదే విధంగా "మొదటి" మరియు "చివరిది" ఎందుకనగా "ఊరీము"నకు (אוּרִים) హెబ్రీ పదము హెబ్రీ అక్షర క్రమములో (א, *అలెఫ్*) మొదటి అక్షరముతో మొదలౌతుంది "తుమ్మీము"నకు (תֻּמִּים) హెబ్రీ పదము హెబ్రీ అక్షర క్రమములోని చివరి అక్షరముతో (ת, *తావ్*). మొదలౌతుంది. అవకాశములన్నిటిలో ఇది సరైన సమాధానం అని ఇది సూచిస్తుంది. అవి "ఏఫోదులో ఉపయోగించబడిన దేవుని చిత్తమును తెలియజేయు వస్తువులు, బహుశా ఇది ఒక విధమైన పవిత్రమైన చీటీ మరియు దేవుని యాజకుడు దానిని ఉపయోగించినప్పుడు విలువైన ప్రవర్తన ద్వార వెలువడిన దాని యొక్క విలువ (సామెతలు 16:33)" (R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990], 562-63). "ఊరీము" మరియు "తుమ్మీము" అను రెండు పదములు రెండు హెబ్రీ పదములతో జోడించబడును వాటి అర్థమేమనగా "అవును" మరియు "కాదు." (George A. F. Knight, *Leviticus*, The Daily Study Bible [Philadelphia: Westminster Press, 1981], 50.) [10]Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 (Shreveport, La.: Lambert Book House, 1974), 20.

[11]8:10లో NASB ఈ విధముగా చెప్తుంది, మోషే "వాటిని అభిషేకించెను," Gordon J. Wenham used the words "sanctified them" (Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979], 135). CEV చెప్తుంది "మోషే . . . అభిషేకతైలముతో మందిరములోని వాటన్నిటిని ప్రోక్షించి వాటిని దేవునికి ప్రతిష్ఠించెను." [12]అహరోనును మరియు అతని కుమారులు యాజకులుగా ఉండుటకు అర్హులు కానీ ఒక్కసారి మాత్రమే ప్రధాన యాజకుని పాత్రను జరిగించేవారు. ప్రధాన యజకత్వము అనేది వారసత్వము ద్వార వచ్చేది, అది తండ్రి నుండి కుమారునికి వెళ్తుంది. అహరోను యజకత్వము పనిని తన కుమారుడైన ఫినేహాసు పొందుకొనెను (సంఖ్యా. 20:23-29, 25:1-13). [13]యాజకులు ఆరగించినటువంటి ఎద్దు యొక్క భాగమును గూర్చి నేపథ్యము ఏమియు చెప్పుట లేదు. బహుశా, ఎద్దులోని ఈ భాగము యాజకులు తరువాత ఉడికించుకొని తినుటకు వేరుచేయబడినదిగా చెప్పబడెను (8:31). [14]R. K. Harrison, *Leviticus*, The Tyndale Old

Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980), 100. [15]Harris, 563. [16]బలిఅర్పణ యొక్క రక్తము మరియు అభిషేకతైలము యొక్క కలయిక అనునది యాజకుల అభిషేకములోని ప్రత్యేక భాగముగా కనిపిస్తుంది. [17]"తరువాత ఏడు రోజులలో ప్రతి రోజుకూడా అహరోనుకు మరియు అతని కుమారులు అభిషేకించవలసిన బాధ్యతను వారికి బదులుగా మోషే బలిని అర్పించాలి అని వచనము 35 సూచిస్తుంది (Harrison, 102). [18]Ibid.